# పరిశోధన సూచిక

**పాఠ్యోద్దేశం :** క్రీస్తు యొక్క పుట్టుక, జీవితము మరియు మరణములను విపులీకరించు (detailed) ప్రవచనములను బయలు పరచుట.

## ఉపోద్ఘాతము

క్రీస్తు శరీరధారిగా అరుదెంచుటకు **ఆత్మీయకారణములను** పెక్కింటిని మనకిచ్చి నట్టియు దేవుని యొద్దనుండి ప్రవక్తలు పొందినట్టియునైన సందేశములను గత పాఠములో మనము చదువుకొంటిమి. అలాగే క్రీస్తుయొక్క పని (mission) మరియు ఆయన వచ్చు కాలము (time) అను వాటియొక్క సాధారణ అవగాహనను కూడ మనము కలిగియుంటిమి. **రోమీయుల పాలన మొదట ఆరంభమైనప్పుడు యెరూషలేమ ప్రాంతములో మనముండియన్నట్లు ఈ పాఠము ద్వారా భావించెదము.**

ఏ సమయమందైనను మెస్సీయ వచ్చుననుటకు దానియేలు యొక్క నాల్గవ రాజ్యపు ఆరంభమే మనకు సూచనయగును. అబద్ధ ప్రవక్తచే మనము మోసపరచబడ గోరము. కావున పాతనిబంధన ప్రవక్తలు ప్రవచించిన ప్రవచనములనుండి మన కొరకు ఒక **పరిశీలన పట్టిక** (check list)ను తయారు చేసుకొందుము. ఈ పరిశీలన పట్టిక కాలానుక్రమము (chronologically)గా సరియైనదగును. మరియు క్రీస్తుకు సంబంధించిన వ్యక్తిగత విషయములను ఈ పట్టిక తెలియజేయును. భౌతిక లోకము లోనికి క్రీస్తు ప్రవేశించుట మరియు లోకములో ఆయనకు సంభవించిన కొన్ని సంఘటనలు, ఆయన మనలను ఎట్లు విడిచి వెళ్ళునో అను విషయములను ఆ పట్టిక మనకు వివరించును.

## పాఠము

*అయితే కాలము పరిపూర్ణమైనప్పుడు దేవుడు తన కుమారుని పంపెను ఆయన స్త్రీ యందు పుట్టి, మనము దత్తపుత్రులము కావలెనని ధర్మశాస్త్రమునకులోబడి యున్న వారిని విమోచించుటకై ధర్మశాస్త్రమునకు లోబడినవాడాయెను.* *గలతీ. 4:4,5*

క్రీస్తు వచ్చినప్పటికి కాలము పరిపూర్ణమైయుండుటకు కారణము - తిరుగుబాటు చేయుచున్న రాజ్యములలో అధికభాగమును జయించిన **రోమా సామ్రాజ్యము** ప్రపంచ శాంతిని సాధించినదని కొందరు చెప్పియుండిరి. రోమీయులు వేసిన గొప్ప రహదారుల వలన ప్రయాణము చేయుట సాధ్యమాయెను. అలాగే విద్యావంతులకు గ్రీకు భాష సార్వత్రిక భాష ఆయెను. ఇదంతయు యదార్థమే గావచ్చును గాని "కాలము సంపూర్ణ మగుటకు ఈ సంగతులు అవసరమని దేవుని ప్రవక్తలలో ఏ ఒక్కరైనను ప్రవచింపలేదు. ఆయనను క్రీస్తు తనయొక్క ప్రత్యక్షతను అగుపరచుటకు పూర్వము, కొన్ని సంగతులు సంభవింపవలసియున్నవని దేవుడు తలంచెనని మనము నిశ్చయముగా ఎరుగగలము. అవసరమైనప్పుడు దేవుడు కొన్ని విషయములలో జోక్యము చేసుకొని మిగిలిన సందర్భములలో మానవుని చిత్తమునకు విడిచిపెట్టియుండెనని మనము చూచెదము. మెస్సీయ వచ్చునప్పుడు పరిస్థితులెట్లుండెనో అట్లే అవి యుండవలసియుండిన యెడల (If the way things were, is the way they had to be when the Messiah came) క్రీస్తు వచ్చిన సమయానికి ఇశ్రాయేలులో పరిస్థితులెట్లుండెనో ఆలోచించుట మనకు ముఖ్యము.

దానియేలు ప్రవచించియున్నట్లు రోమీయులు ప్రపంచమును పాలించిరి. మరియు ఇతరములైన మరికొన్ని ప్రవచనములు నెరవేరుటకు వారు సహాయపడిరి. ఉదాహరణకు -క్రీస్తు బేత్లెహేములో జన్మింపవలసియున్నదని మన పరిశీలన పట్టికలో కనుగొందుము. అయితే క్రీస్తును కనుటకు దేవుడు ఏర్పరచుకొన్న కన్యక గలిలయలో నివసించుచుండెను. **బేత్లెహేము** తమ జన్మస్థలమైనందున మరియు, యోసేపులు జనసంఖ్యలో వ్రాయబడుటకు కైసరు ఔగస్తు (Caesar Agustus) వారిని బేత్లెహేము నకు రప్పించుటవలన సమస్యను పరిష్కరించినవాడాయెను (లూకా 2:1). యోసేపు, మరియలు యూదాగోత్రికులు మరియు "యూదా యొద్దనుండి దండము తొలగి పోదని" యాకోబు ప్రవచించి యుండెనని మనము జ్ఞాపకము చేసికొందము (మత్తయి 1:17; ఆది. 49:10). దేవుడు జోక్యము చేసుకొనెనా? లేక ఈ సంగతులు మామూలుగా సంభవించినవా?

దేవుని అభిషిక్తునికి విరోధముగా అన్యజనుల రాజులు లేచెదరని కూడ ప్రవక్తలు ప్రవచించి యుండిరి (కీర్తన 2:1,2). ఇలాంటి విషయాలలో రోమనులకు అంత ఆసక్తి లేకపోయినప్పటికి యూదా నాయకులు అధిక ఆసక్తి కలిగియున్నారు. ఎవరికైనను మరణ శిక్ష విధించుటకు వారికి వీలు లేకుండినది. కాబట్టి యేసును చంపుటకు వారు రోమీయులను ఒప్పింపవలసినవారై యుండిరి (యోహాను 18:31). అది జరుగక ముందు సంభవించియున్న సంగతులన్నియు అగత్యమని యేసు చెప్పెను (లూకా 9:22).

రోమీయుల చేత ఇశ్రాయేలీయులు పాలింపబడుచున్నను తమ యొక్క అధికార మంతటిని ఇశ్రాయేలీయులు కోల్పోలేదు. పౌర శాసనములను ఉల్లంఘించకయు, కైసరు కీర్తి ప్రతిష్టలకు భంగము కలిగించకయు వారుండినంత వరకు దేవుని ఆరాధించుకొను స్వేచ్ఛను వారు కలిగి యుండిరి. క్రీస్తు భూమి మీద జీవించుచుండినప్పుడు లేవీయ యాజకత్వము పనిచేయుచుండెను. ప్రధాన యాజకుడైన కయపను ఒక ప్రవక్తగా దేవుడు వినియోగించుకొనెను మరియు కయప యొక్క స్వకీయచెడ్డ ప్రవచనము నిజమవుటకు కూడ దేవుడు వానినే విని యోగించుకొనెను (లూకా 3:2; మత్తయి 20:18,19). యేసు ధర్మశాస్త్రమును అనుసరించి యుండెను మరియు

ఆయన ప్రధాన యాజకుని గుర్తించెను (మార్కు 1:44). వారు యేసును చంపినప్పుడు, ఆయన, ఆయన శిష్యులు పస్కావిందును ఆచరించిరి (మత్తయి 26:2). ఈ క్రింది లేఖనము కయప యొక్క ప్రవచనమును గూర్చి యోహాను వివరణ:

> *తనంతట తానే యీలాగు చెప్పలేదు గాని ఆ సంవత్సరము ప్రధాన యాజకుడై యుండెను గనుక యేసు ఆ జనము కొరకును, ఆ జనము కొరకు మాత్రమే గాక చెదరిపోయిన దేవుని పిల్లలను ఏకముగా సమకూర్చుటకును, చావనైయున్నాడని ప్రవచించెను* *యోహాను 11:51,52.*

యేసు భూమి మీద జీవించుచుండగా యూదులు పస్కా, మరియు పెంతెకొస్తు పండుగలను, ప్రాయశ్చిత్తదినము కొరకైన ఉపవాసమును పాటించుచుండిరి (యోహాను 11:55; అపొ. కార్య. 2:1, 27:9). బలులు అర్పింపబడు చుండినవి. విశ్రాంతి దినము ఆచరింపబడుచుండెను ధర్మశాస్త్రము; చదువబడుచుండెను గాని ఎల్లవేళల యదార్థమైన రీతిలో (right spirit) యిది జరుగలేదు (యోహాను 2:14; మార్కు 2:24; లూకా 4:17-21). క్రీస్తు కొరకు కొందరు సిద్ధపడి యుండిరి మరియు వారు నిశ్చయముగా ఆయనను గుర్తించియుండిరి (యోహాను 1:33). మిగిలినవారు కఠినపరచబడి ప్రవచనమును నెరవేర్చుటకు వినియోగింపబడిరి (రోమా 11:7). ఇది కూడ ప్రవచనానుసారమే జరిగినది (రోమా. 11:8-10).

దేవుని కుమారుడైన యేసుక్రీస్తును ఇశ్రాయేలీయులు సంహరించినందున వారొక దుష్టతరము వారని మనము నిర్ధారింపవచ్చును. అయినప్పటికిని యోహాను తండ్రియు యాజకుడైన జెకర్యా మరియు అతని భార్య ఎలీసబెతులు నీతిమంతులైయుండిరి (లూకా 1:6). మందిరము నొద్ద ప్రార్థనలు చేయుచుండు జనసమూహములు కనుగొనబడగలవు (లూకా 1:10). అవినీతితో నిండిన నాయకత్వమునకు బదులు యీ సమయము, ఆత్మీయముగా ఇశ్రాయేలీయుల యొక్క ఉన్నత దశలలో ఒక దశయైయున్నది.

రోమా సామ్రాజ్యములో హేరోదు యెరూషలేములో రాజుగా నున్న సమయ మందు మనము నివసించుచున్నట్లు భావించుకొందము. మెస్సీయ వచ్చినప్పుడు ఆయనను మనము గుర్తింప సమర్థులము కాగోరుచున్నాము. కావున పాతనిబంధన ప్రవచనముల నుండి మన కొరకొక **పరిశీలన పట్టికను** మనము తయారుచేసు కొందము. ఇదే పరిశీలన పట్టిక నేడు మన విశ్వాసమును బలపరచగలదు. "నీవు నన్ను చూచి నమ్మితివి చూడక నమ్మినవారు ధన్యులు" అని యేసు తోమాతో చెప్పి నప్పుడు బహుశా ఆయన అదే తన మనస్సునందు ఆలోచించెనేమో (యోహాను 20:29).

ప్రవచనములన్నింటిని అవి సంభవించినట్లుగానే కాలక్రమేణానుసారమైన రీతి (chronological order)లో వరుసగా వ్రాయుదము. ఈ ప్రవచనములు ఎట్లు నెరవేరునో చూపించు క్రొత్త నిబంధన లేఖనములను అయిదవ పాఠములో మనము చదువు కొందము. ఈ ప్రవచనము ఎట్లు నెరవేరెనో పరిశుద్ధాత్ముడు మనకు చూపించును.

1. *యెహోవా నియమించిన భయంకరమైన ఆ మహాదినము రాకమునుపు నేను ప్రవక్తయగు ఏలీయాను మీయొద్దకు పంపుదును.* *మలాకీ 4:5*
2. *కాబట్టి ప్రభువు తానే యొక సూచన మీకు చూపును ఆలకించుడి, కన్యక గర్భవతియై కుమారుని కని అతనికి ఇమ్మానుయేలను పేరు పెట్టును.* *యెషయా 7:14*
3. *బేత్లెహేము ఎఫ్రాతా, యూదావారి కుటుంబములలో నీవు స్వల్పగ్రామమైనను నా కొరకు ఇశ్రాయేలీయులను ఏలబోవువాడు నీలోనుండి వచ్చును.* *మీకా 5:2*
4. *యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు - ఆలకించుడి, రామాలో అంగలార్పును మహా రోదనధ్వనియు వినబడుచున్నవి రాహేలు తన పిల్లలను గూర్చి యేడ్చుచున్నది ఆమె పిల్లలు లేకపోయినందున ఆమె వారిని గూర్చి ఓదార్పు పొందనొల్లకున్నది.* *యిర్మీయా. 31:15*
5. *ఇశ్రాయేలు బాలుడైయుండగా నేను అతనియెడల ప్రేమకలిగి నా కుమారుని ఐగుప్తుదేశములో నుండి పిలిచితిని.* *హోషేయ 11:1*
6. *....అంత్యకాలమున ఆయన సముద్ర ప్రాంతమును, అనగా యొర్దాను అద్దరిని అన్యజనుల గలిలయ ప్రదేశమును మహిమగల దానిగా చేయుచున్నాడు. చీకటిలో నడుచు జనులు గొప్పవెలుగును చూచుచున్నారు. మరణచ్ఛాయగల దేశనివాసుల మీద వెలుగు ప్రకాశించును.* *యెషయా 9:1,2*
7. *ఇదిగో నేను ఆదుకొను నా సేవకుడు నేను ఏర్పరచుకొనినవాడు నా ప్రాణమునకు ప్రియుడు అతనియందు నా ఆత్మను ఉంచియున్నాను అతడు అన్యజనులకు న్యాయము కనుపరచును.* *యెషయా 42:1*
8. *యెహోవా పేరట వచ్చునాడు ఆశీర్వాద మొందునుగాక యెహోవా మందిరములో నుండి మిమ్ము దీవించుచున్నాము.* *కీర్తనల 118:26*
9. *....నీ రాజు నీతి పరుడును రక్షణ గల వాడును దీనుడునై, గాడిదను గాడిదపిల్లను ఎక్కి నీయొద్దకు వచ్చుచున్నాడు.* *జెకర్యా 9:9*
10. *నేను నమ్ముకొనిన నా విహితుడు నా యింట భోజనము చేసిన వాడు నన్ను తన్నుటకె తన మడిమె నెత్తెను.* *కీర్తనల 41:9*
11. *....వారు నా కూలికై ముప్పది తులముల వెండి తూచి ఇచ్చిరి. యెహోవా యెంతో అబ్బురముగా వారు నా కేర్పరచిన క్రయధనమును కుమ్మరికి పారవేయుమని నాకు ఆజ్ఞ ఇయ్యగా నేను ఆ ముప్పది తులముల వెండిని తీసికొని యెహోవా మందిరములో కుమ్మరికి పారవేసితిని.* *జెకర్యా 11:12,13*

12. అన్యజనులు ఏల గల్లంతు చేయుచున్నారు? జనములు ఏల వ్యర్థమైన దానిని తలంచు చున్నవి? ... భూ రాజులు యెహోవాకును ఆయన అభిషిక్తునికి విరోధముగా నిలువబడుచున్నారు ఏలికలు ఏకీభవించి ఆలోచన చేయుచున్నారు. కీర్తనల 2:1-3

13. ... గొఱ్ఱెలు చెదరిపోవునట్లు కాపరిని హతముచేయుము. జెకర్యా 13:7

14. యెషయా 53వ అధ్యాయము మరియు ఇతరములైన ప్రవచనములు క్రీస్తు సిలువ వేయబడుట (crucifixion) కు సంబంధించిన వివరణలను మనకిచ్చుచున్నవి.

A. యెషయా 53 అధ్యాయము.

3వ వచనము. ..అతడు తృణీకరింప బడినవాడు గనుక మనము అతనిని ఎన్నిక చేయకపోతిమి.

4వ వచనము, నిశ్చయముగా అతడు మన రోగములను భరించెను. మన వ్యసనములను వహించెను.

7వ వచనము, వధకు తేబడు గొఱ్ఱెపిల్ల

9వ వచనము, అతడు మరణమైనప్పుడు భక్తిహీనులతో అతనికి సమాధి నియమింప బడెను. ధనవంతుని యొద్ద అతడు ఉంచబడెను.

12వ వచనము, కావున గొప్పవారితో నేను అతనికి పాలు పంచిపెట్టెదను.

B. వారు నాకు చేదును ఆహారముగా పెట్టిరి. నాకు దప్పిక యైనప్పుడుచిరకను త్రాగనిచ్చిరి. కీర్తనల 69:21

C. నా వస్త్రములు వారు పంచుకొనుచున్నారు. నా అంగీకొరకు చీట్లు వేయు చున్నారు. కీర్తనల 22:18

D. దావీదు సంతతి వారి మీదను యెరూషలేము నివాసులమీదను కరుణ నొందించు ఆత్మను విజ్ఞాపన చేయు ఆత్మను నేను కుమ్మరింపగా వారు తాము పొడిచిన నామీద దృష్టియుంచి, యొకడు తన యేక కుమారుని విషయమై దుఃఖించునట్లు తన జ్యేష్ఠపుత్రుని విషయమై యొకడు ప్రలాపించునట్లు అతని విషయమై దుఃఖించుచు ప్రలాపింతురు. జెకర్యా 12:10

E. నా దేవా నా దేవా, నీవు నన్నేల విడనాడితివి? కీర్తనల 22:1

F. నా ఆత్మను నీ చేతికప్పగించుచున్నాను. యెహోవా సత్యదేవా, నన్ను విమోచించు వాడవు నీవే. కీర్తనల 31:5

15. ఎందుకనగా నీవు నా ఆత్మను పాతాళములో విడిచిపెట్టవు. నీ పరిశుద్ధుని కుళ్ళు పట్టనియ్యవు. కీర్తనల 16:8-11

## చర్చ కోసం ప్రశ్నలు

1. రోమా ఇశ్రాయేలును జయించిన కాలమందు నీవు జీవించియుండిన యెడల అబద్ధపు క్రీస్తు చేత మోసగింపబడకుండునట్లు నిన్ను నీవు ఎట్లు కాపాడుకొని యుందువు?
2. క్రీస్తును గూర్చిన ప్రవచనములను నెరవేర్చిన మానవ వ్యవహారములో దేవుని జోక్యము ఉండెనని స్పష్టముగా చూపు రెండు సంఘటనలను వరసగా వ్రాయుము?
3. యేసు జనన సమయమందు ఇశ్రాయేలులోని పరిస్థితికి సంబంధించిన మంచి దృక్పథమును కలిగియుండునట్లు మనకు సహాయము చేయు అనేక వాస్తవ ములను వరుసగా వ్రాయుము.
4. యేసు భూమిపై జీవించుచుండిన కాలములో ఇశ్రాయేలీయుల ఆత్మీయస్థితికి సంబంధించి నీ యొక్క అవగాహన నిమ్ము.
5. ఈ పాఠములో ప్రతిపాదించిన పరిశీలన పట్టిక మన విశ్వాసమును నేడు ఎందుకుబలపరచును?
6. పరిశీలన పట్టికలోని ప్రతి లేఖనమును గూర్చిన నీ అవగాహన నిమ్ము.
7. క్రొత్త నిబంధనను పరిశోధించి, పరిశీలన పట్టికలోని ప్రతి లేఖనమునకు సంబంధించిన వచనములను వరుసగా వ్రాయుము.
8. క్రొత్త నిబంధన రచయితలచే ఎత్తి వ్రాయబడిన ఇతర ప్రవచనములను ఈ పరిశీలన పట్టికకు నీవు చేర్చగలవా?
9. యూదా ప్రజలు ఈ పరిశీలన పట్టికను కలిగియుండిరి కాని, మెస్సీయ వచ్చెనని వారిలో ఎక్కువ మంది నమ్మరు. వారు నమ్మలేదని నీవు ఎందుకు తలంచుచున్నావు?
10. ఒకవేళ ఈ లేఖనములన్నియు నెరవేరి యుండకపోయినయెడల దేవునికి సంబంధించి లోకమంతయు ఈ సమయమందు ఏమవును?